క్లుప్తంగా

వేలం వాయిదా

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని కల్లెపల్లిలో శ్రీబంగారు మైసమ్మతల్లి దేవస్థానంలో దున్నపోతులు, కొబ్బరిచిప్పలు, తలనీలాలు సేకరించుకునే హక్కు కోసం నిర్వహించే వేలాన్ని ఈనెల 28కి వాయిదా వేసినట్లు ఆ ఆలయ కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. శుక్రవారం వాడపల్లి దేవస్థానం మేనేజర్ మృత్యుంజయశాస్త్రి సమక్షంలో నిర్వహించిన బహిరంగ వేలంలో గత సంవత్సరం కంటే తక్కువ పాట రావడంతో ఆ వేలాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ భాషానాయక్, మాజీ సర్పంచ్ జనార్దన్‌నాయక్, నెహ్రూ నాయక్, దస్రునాయక్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

త్రిపురారం : ఎర్రబెల్లి విద్యుత్ సబ్ స్టేషన్ 132 కేవీ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు కామరెడ్డి గూడెం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ రవీందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటిపల్లి, అన్నారం, కామరెడ్డి గూడెం,కంపాలపల్లి, కొణతాలపల్లి, బృందావనపురం గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు, వ్యాపారస్తులు, రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

గుర్రంపోడు : మండలకేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఇంటర్ విద్యార్థులకు కామర్స్ సబ్జెక్టు బోధించేందుకు అధ్యాపక పోస్టుకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అపర్ణ తెలిపారు. ఎంకామ్, బీఈడీ అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

పెద్దవూర : మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఉపేందర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సమావేశాన్ని శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి నిర్వహించనున్నట్లు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు చెందిన పూర్తి నివేదికలతో విధిగా హాజరుకావాలని పేర్కొన్నారు.

టీబీపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారి

చందంపేట : మండలంలోని రేకులగడ్డగ్రామంలో శుక్రవారం ఏసీఎఫ్ క్యాంప్‌లో భాగంగా గ్రామస్తులకు టీబీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టీబీ నోడల్ పర్సన్ పులికంటి భాస్కర్ టీబీ లక్షణాలు, టీబీ సోకితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ప్రజలు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. టీబీ సోకితే ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా మందులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం నాగశ్రీ, ఆశ వర్కర్ రజిత, పాల్గొన్నారు.

లక్కీ డ్రా విజేతలకు బహుమతులు అందజేత



బహుమతులు అందజేస్తున్న డీఎం పాల్

మిర్యాలగూడ టౌన్ : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో 'ఆర్టీసీ బస్సెక్కండి -బహుమతి పొందండి' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం లక్కీ డ్రా తీశారు. అనంతరం ఈ లక్కీ డ్రా విజేతలకు డీఎం బొల్లెద్దు పాల్ బహుమతులు అందజేసి మాట్లాడారు. మిర్యాలగూడ నుంచి విజయవాడ వైపు వెళ్లే రూట్లల్లో డీలక్స్ బస్సులో ప్రయాణించే మహిళలు మాత్రమే ఈ లక్కీ డ్రాలో అర్హులని తెలిపారు. ఆదాయం పెంపుతో తమ టార్గెట్ ఓఆర్‌ను సాధించేందుకు మహిళా ప్రయాణికులను ఆకట్టుకునే విధంగా జీవీ మాల్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికులు దిగి వెళ్లే సమయంలో టికెట్ వెనుక అడ్రస్, ఫోన్ నెంబర్లు రాసి బస్సు డ్రైవర్ వెనుకాలో ఉన్న బాక్స్‌లో వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ భారతీబాయి, ఎంఫ్ పుప్పాల యాదగిరి, జీవీ మహాల్, సిబ్బంది ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

చందంపేట మండలంలోని ముర్పునూతల గ్రామపంచాయతీ పరిధిలోని పాతఊరుతండ గ్రామానికి చెందిన మానావత్ లోక్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న లోకసాని కృష్ణారెడ్డిన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడు లోక్య కుమారుడు రేడ్యకు రూ. 5వేలను ఆర్థికసాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో మాజి ఉప సర్పంచ్ భాను పాల్గొన్నారు.

యోగా సాధనతో మానసిక ప్రశాంతత



నాగార్జునసాగర్ : యోగాసనాలు సాధన చేస్తున్న విద్యార్థులు



దేవరకొండ : స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

దేవరకొండ : నిత్యం యోగా సాధన చేయడంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అసోసియేషన్ భవనంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, పీజే శ్యాంసన్, తాళ్ల సురేష్, క్రాంతి, భాస్కర్, శ్రీను, తదితరులున్నారు. అలాగే పట్టణంలోని ఎంకేఆర్ డిగ్రీ కళాశాలలో అంర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా ట్రైనర్ మహేష్ విద్యార్థులు, అధ్యాపకులతో పలు యోగాసనాలు సాధన చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమావత్ రవి, వైస్ ప్రిన్సిపాల్ రామరాజు, లింగారెడ్డి, మకట్‌లాల్, బాల, పృథు, లింగమయ్య, కోటయ్య పాల్గొన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

మిర్యాలగూడ టౌన్ : యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని మండల న్యాయ సేవా సంస్థ అధ్యక్షులు, ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి జి. వేణు అన్నారు. శుక్రవారం స్థానిక కోర్టు అవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాను నిర్వహించారు. అనంతరం యోగా గురువులు నాగేందర్, గురునాథరెడ్డిలను శాలువాలతో న్యాయమూర్తులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సుజయ్, జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణలత, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అపూర్వ రవళి, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జి. రామకృష్ణారెడ్డి, సకినాల వేలాద్రి, కోశాధికారి ఎం. పవన్‌కుమార్‌లతో పాటు సినియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులున్నారు.

మిర్యాలగూడ : ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో యోగాను అలవాటుగా చేసుకోవాలని పలువురు యోగా గురువులు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణంలో యోగా క్లబ్ మిర్యాలగూడలో గురూజీ చీదళ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో యోగా ఆసనాలు వేశారు. కార్యక్రమంలో కోల సైదులు, కంచర్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, పంతులునాయక్, మజ్జిగపు అంజిరెడ్డి, పాలిశెట్టి నాగేశ్వర్‌రావు, పైడిమర్రి సురేష్, వంగాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకుడు సుజయ్‌కుమార్ విద్యార్థులతో యోగా ఆసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కెకె.జయరాజన్, ఇన్‌చార్జి మధునాయర్ తదితరులు పాల్గొన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా శ్రీ ప్రకాశ్ రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థులు యోగా ఆసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కొలిపాక రమాకాంతారావు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, జోజి, ప్రకాశ్, గిరిధర్‌రావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కొండమల్లేపల్లి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం యోగా ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగా ప్రాధాన్యతను తెలియజేశారు.

డిండి : మండలంలో ప్రపంచ జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం, సాయిబాబా ఆలయ ఆవరణం, ఎర్రారంలోని తంబాలబండ చెరువు వద్ద, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగా చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డానియల్, ఏపీఓ జయరాజు, షకీల్, నవీన్, నరేందర్, రమేష్ పాల్గొన్నారు.

పెద్దవూర: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో యోగా గురు జానీ ఉపాధ్యాయులు విద్యార్థులచే యోగాసనాలు వేయించారు. యోగా విశిష్టతలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం తరి రాము, ఉపాధ్యాయులు శైలజ, కృష్ణయ్య, రామ్మోహన్, రమాదేవి, నాగరాజు, నారాయణరెడ్డి, సరోజినిదేవి, షాబుద్దీన్, శంకర్ పాల్గొన్నారు.

యోగాను అలవాటు చేసుకోవాలి

వేములపల్లి : ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో యోగాను అలవాటుగా చేసుకోవాలని ప్రిన్సిపాల్ భూక్యా లక్ష్మణ్‌నాయక్ అన్నారు. శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులత ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌నాయక్ యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, జగన్మోహన్, అమరేందర్‌రెడ్డి, కృష్ణయ్య, శ్రీధర్‌కుమార్, చైతన్యలత, నిర్మల, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : యోగా చేస్తున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు



హాలియా : డిగ్రీ కళాశాలలో..

గుర్రంపోడు : యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని పాఠశాలల్లో విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా యోగాసనాలతో ఆరోగ్యం, మానసిక ఉల్లాసం వంటి ప్రయోజనాలను వివరించారు.

నిడమనూరు: నిడమనూరు మోడల్‌స్కూల్‌లో యోగా డే సందర్భంగా విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రంజిత, ఫిజి కల్ డైరెక్టర్ బెజవాడ గిరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హాలియా: ప్రతి రోజు యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవికుమార్, చింతగూడెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు అబ్బిరెడ్డి వేమారెడ్డి, హాలియా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బూరుగు రామ్మూర్తి అన్నారు. శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ యాదయ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్, ఎండీ పాషా, పురం వెంకటయ్య, డాక్టర్ సాగర్ల సత్తయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయుడు లింగాల శ్రీనివాస్, దూసరి మధు, ఈగల లింగయ్య, వెంకటేశ్వరరావు, దివ్యలక్ష్మి తదితరులు ఉన్నారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరింపుచుకొని స్థానిక శ్రీశ్లోక విద్యాసంస్థ ఆవరణలో పాఠశాల విద్యార్థులతో వారు యోగా చేయించి ప్రాముఖ్యతను తెలిపారు. ఈకార్యక్రమంలో యోగా గురుజీ సత్యనారాయణ రాజు, పాఠశాల చైర్మన్ కుకడాల ఆంజనేయులు, లక్ష్యా స్కూల్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు సతీష్, విజయబాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, శ్రీశ్లోక ప్రిన్సిపాల్ సిద్దికి, డైరెక్టర్లు కుకడాల సంతోష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలతో..

అడవిదేవులపల్లి : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉపాధి హామీ కూలీతో ఎంపీడీఓ కరుణాకర్ రావు యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూలీలు, అధికారులు తదితరులున్నారు.

నాగార్జునసాగర్ : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నందికొండ మున్సిపాలిటీలోని బీసీ స్కూల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ యోగాసనాల విశిష్టతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు వెంకటేశ్వర్లు, మహేష్, ఏటీపీ సురేష్ పాల్గొన్నారు.



డిండి: ఎర్రారం వద్ద యోగాసనాలు వేస్తున్న ఎంపీడీఓ డానియల్, ప్రజలు



కొండమల్లేపల్లిలో..



పెద్దవూర జెడ్పీహెచ్‌ఎస్‌లో..



అడవిదేవులపల్లి : ఉపాధి హామీ కూలీలతో యోగాసనాలు వేయిస్తున్న ఎంపీడీఓ

అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ అర్బన్ : అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ముడావత్ జగన్, కుర్ర సైదానాయక్ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. సీబీఎస్ఈ , కరికులం, ఇంటర్నేషనల్ పేర్లతో యజమాన్యాలు మోసగిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా హక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25శాతం ఉచిత విద్యను అందించకపోతే జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, తరుణ్, సిపాయి, శివ, రమేష తదితరులున్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాలల ఎదుట ధర్నా

దేవర కొండ : పట్టణంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ కళాశాలలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు యలమల గోపిచంద్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఆయా కళాశాలల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండలో పలు ప్రైవేట్ కళాశాలలు అనుమతులు లేకున్నా అడ్మిషన్లు నిర్వహిస్తున్నారన్నారు. పేద విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలు నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇందుకు సంబంధించి ఈ విషయాన్ని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దృష్టికి తీసుకెళ్లినా పట్టనట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. కమర్షియల్ భవనాల్లో కళాశాలలు నిర్వహిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అంకూరి శ్రీకాంత్, హేమ సుందర్,మహేందర్, సిద్ధు, సోయబ్ , తదితరులున్నారు.

'రైస్ మిల్లులో నామమాత్రపు తనిఖీలు'

మిర్యాలగూడ : మండలంలోని యాద్గార్‌పల్లిలో పర్యావరణాన్ని దెబ్బతీస్తున్న రైస్ మిల్లుల్లో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు నామమాత్రపు తనిఖీలు చేసి వెళ్లిపోయారని ఆ గ్రామస్తుడు గువ్వల సైదులు ఆరోపించారు. శుక్రవారం ఆయన ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. గ్రామంలో వాయు, నీటి కాలుష్యానికి పాల్పడుతున్న రైస్ మిల్లులపై తనిఖీలను కలెక్టర్, ఆర్డీఓ సమక్షలో నిర్వహించాల్సి ఉండగా రైస్ మిల్లుల యాజమాన్యానికి ముందస్తు సమాచారం అందించి రైస్ మిల్లుల్లో మిల్లింగ్ పనులను నిలిపివేసి తనిఖీలు చేపట్టారని ఆరోపించారు. తనిఖీల అనంతరం ఎలాంటి వివరణ ఇవ్వకుండా అధికారులు వెళ్లిపోయారన్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో కాలుష్యానికి పాల్పడుతున్న రైస్ మిల్లుల్లో కలెక్టర్, ఆర్డీఓ, గ్రామస్తుల సమక్షంలో తనిఖీలు చేపట్టి పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మిల్లులను సీజ్ చేయాలని కోరారు.

ధరణి సమస్యలు త్వరగా పరిష్కరించాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ధరణి సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మిర్యాలగూడ ఆర్డీఓ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధరణి పనితీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ధరణిలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ, రైతులకు ఇబ్బందులు కలుగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. పనుల్లో ఎవరూ నిర్లక్ష్యం చేసిన సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాగమణి, అధికారులు పాల్గొన్నారు.

ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు సన్మానం



జీహెచ్‌ఎంలను సన్మానిస్తున్న నాయకులు

పెద్దవూర : జీహెచ్‌ఎంలుగా ప్రమోషన్ పొంది బాధ్యతలు స్వీకరించిన మండలంలోని పులిచర్ల, వెల్మగూడెం, పెద్దగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌ల హెచ్‌ఎంలను శుక్రవారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూలమాలు, శాలువాలతో సత్కరించి పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్‌లు, జ్ఞాపికలను అందించారు. సన్మానం పొందిన వారిలో సీహెచ్ సత్యనారాయణ, సీహెచ్. శ్రీనివాస్, చిన నారాయణరెడ్డిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్.దుర్గాప్రసాద్, నాయకులు సక్రునాయక్, వి.వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, దేవేందర్, పాపిరెడ్డి, పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలి



మిర్యాలగూడ : సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి డాక్టర్ వెంకట్‌రెడ్డి

మిర్యాలగూడ : ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి, పథకాల అమలు కు ప్రతి సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి డాక్టర్ వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ శేష గిరిశర్మలు అన్నారు. శుక్రవారం వారు ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి సోమవారం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఎంపీడీఓ కారార్యలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అందని వారు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గృహ జ్యోతి అమలుకు, సబ్సిడీ గ్యాస్ కోసం, పింఛన్ల కోసం అవసరమయ్యే సదరం సర్టిఫికెట్, మరణ ధ్రువీకరణ పత్రాలు వంటి ఇతర సమస్యలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యాలయంలో సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ సోమవారం ప్రజావాణి

వేములపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఎఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతీ సోమవారం నిర్వహించనున్నట్లు మండల ప్రత్యేకాధికారి మక్బుల్‌అలీ, ఎంపీడీఓ శారదాదేవిలు తెలిపారు. శుక్రవారం వారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఈ నెల 24న ప్రజావాణి

త్రిపురారం : మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు త్రిపురారం ఇన్‌చార్జ్ ఎంపీడీఓ విజయకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30గంటల నుంచి ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మధ్యాహ్నం 2గంటల తరువాత ప్రజావాణిలో వచ్చే దరఖాస్తుల పరిశీలన చేస్తామని పేర్కొన్నారు.


ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి : ప్రతి సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో ఎంపీడీఓ కోరారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజావాణి దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

గ్రూప్స్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ టౌన్ : గ్రూపు 1,2,3 అభ్యర్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ అనుమలు సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో గ్రూపు, 2,3 పోస్టులను పెంచాలన్నారు. పేపర్ లీకేజీ నష్టపోయిన వారికి న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో మేడి కిరణ్, రవి, నాగయ్య, వినోద్, పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి పండుగ



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : మండలం జాలుబావితండాలో శుక్రవారం బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుల వేద మంత్రోత్సవాల మధ్య పండుగను నిర్వహించారు. ఈ మహోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు నైవేద్యం సమర్పించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

విద్యాశాఖ మంత్రిని నియమించాలి

మిర్యాలగూడ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 200 రోజులు పూర్తికావొస్తున్నా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం శోచనీయమని సీపీఎం దామరచర్ల మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన దామరచర్ల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాపానాయక్, దయానంద్, కోటిరెడ్డి, బాలసైదులు ఉన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు



నాణ్యతా ప్రమాణాలు పాటించని సీసీ రోడ్డు నిర్మాణ పనులు అడ్డుకున్న గ్రామస్తులు

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని దేవరోనితండాలో ఉపాధి హామీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చినట్లు గ్రామస్తులు ఆరోపిస్తూ శుక్రవారం రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకున్నారు. సీసీ రోడ్ల నిర్మాణంలో 20 ఎంఎం, 30ఎంఎం మిక్సింగ్‌తో కూడిన కంకరను వాడాలి. కానీ ఇక్కడ మాత్రం 40ఎంఎంతో కూడిన కంకరను వాడుతున్నారు. ఈ విషయంపై పంచాయతీరాజ్ ఏఈ ధర్మేంద్రను ఫోన్‌లో సంప్రదించగా నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే గుత్తేదారుకు బిల్లులు చెల్లించమని, సరైన రీతిలో నిబంధనల ప్రకారం సీసీ రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. గ్రామస్తులు ప్రభుత్వ సొమ్మును ఇలా నిర్వీర్యం చేయడం తగదని సదరు గుత్తేదారుపై అధికారులపై పై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళి



మిర్యాలగూడ టౌన్ : జేసీ భవనంలో నివాళులర్పిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు



మిర్యాలగూడ : జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మిర్యాలగూడ : మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూడిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబనాయక్ అన్నారు. శుక్రవారం జయశంకర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, దుర్గాప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని పట్టణంలోని జేసీ భవన్‌లో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గడగోజు చంద్రశేఖర్, రాష్ట్ర స్వర్ణకార సంఘం ఇనుగుర్తి గోవర్ధనచారిలు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలోని ఎస్ఎస్‌పీ క్యాంపులోని బకల్‌వాడీ పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జయశంకర్ 13వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపు తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద శుక్రవారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ 13వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సైదాచారి, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈశ్వరాచారి, శ్రీనివాసచారి, లక్ష్మినారాయణ, శ్రీనివాసాచారి, ఉపేంద్రాచారి, ఎస్కె సర్దార్, పాఠశాల ఉపాధ్యాయులు మధుసూధన్, రహీం, ఉమాశంకర్, అనిల్, అనిత, సైదమ్మ, సైదులు, పద్మావతి, ఝాన్సీ, రమణమ్మ, లక్ష్మణ్, సరోజ, పద్మజ, శ్రీనివాస్‌రావు, వెంకట్‌రెడ్డి, ఏడుకొండలు, బీసీ జేఏసీ కో కన్వీనర్ జయరాజు, మురళి యాదవ్, పసుపులేటి శ్రీనివాస్, దువ్వ చంద్రశేఖర్, యాదగిరి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ అర్బన్: విజేత డిగ్రీ కళాశాలలో..

మిర్యాలగూడ అర్బన్: తెలంగాణ జీవనది ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని మిర్యాలగూడ పట్టణంలోని విజేత డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పారామెడికల్ ప్రిన్సిపల్ రాధాకృష్ణ, చారి, మధు, నాగయ్య, హరి, దుర్గయ్య, రాజారాం, జ్యోతి. సంధ్య, రమేష్, ప్రవీణ్, బాలాజీ, ప్రసన్న తదితరులున్నారు.

బైపాస్ అలైన్‌మెంట్ మార్చాలని వినతి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కంచర్ల భూపాల్‌రెడ్డి, తదితరులు

నల్లగొండ టూటౌన్ : నల్లగొండలో నూతన బైపాస్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కోరారు. బైపాస్ రోడ్డులో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితులతో కలిసి శుక్రవారం కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బైపాస్ రోడ్డు అలైన్‌మెంట్ ఇష్టంవచ్చినట్లు మార్చి పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. బాధితుల గోడు పట్టించుకోకుండా మంత్రి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, బైపాస్ ప్లాన్ 3ని వెంటనే మార్చకపోతే బాధితులతో కలిసి పాదయాత్ర చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, బోనగిరి దేవేందర్, కంచనపల్లి రవీందర్‌రావు, జమాల్ ఖాద్రీ, మారగోని గణేష్, మెరుగు గోపి పాల్గొన్నారు.